# లోక విద్య ప్రపంచం

పక్షపత్రిక

సంపుటి-1, సంచిక-1 1 డిసెంబర్- 2012 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2

## ముందుమాట మరోసారి

గత సంవత్సరం ఇదే నెలలో లోక విద్య ప్రపంచం బులెటన్లని ప్రారంభించాం. అదే సమయంలో పేపరు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేశాం. ప్రభుత్వ యంత్రాంగం యొక్క మద్దతు గ్రామీణ ప్రాంతానికి ఎంత ఉంది అంటే పట్టణంలో ప్రారంభించే పెట్టుబడిదారీ పత్రికలకు ఒక నెలలోనే పేరును నిర్ధారించుకునే అవకాశం ఉండగా, మనం ప్రారంభించడానికి ఒక సంవత్సరకాలం పట్టింది.

ఇక ఆర్థిక పరంగా చూస్తే గ్రామీణ లోకవిద్యాధరుల మద్దతుతో మాత్రమే నడిచే ఈ పత్రికను నామమాత్రపు మద్దతు మూలంగా ప్రస్తుతం 1000 కాపీల నుండి 1500 కాపీలు మాత్రమే మనం ప్రచురించ గలుగుతున్నాము. తెలుగు భాష చదవగలిగే లోకవిద్యాధరులు సుమారు 7, 8 కోట్ల మంది ఉండగా మేము చేస్తున్న ప్రయత్నం సముద్రంలో నీటిబొట్టే. అందుచేత పత్రిక ముఖ్యంగా 'లోకవిద్య' ప్రచారం విస్తృతంగా చేయడం కోసం మరింత ఆర్థిక వనరులు సమకూర్చవలసిందిగా లోక విద్యాధరులకు దాని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. పత్రిక చదవటం, చదివించటం, చర్చించటం వ్యాసాలు, వార్తలు వ్రాయటంతో పాటు ఆర్థిక సహకారాన్ని అర్థిస్తున్నాం.

ఈ పత్రిక చేతి వృత్తులవారికి, చిల్లర వ్యాపారస్తులకు, తోపుడు బండ్ల వారికి, కుటీర పరిశ్రమల వారికి, కుల వృత్తులవారికి, వ్యవసాయ దారులకు, గిరిజనులకు గ్రామీణ ప్రాంతం పునర్ నిర్మాణం కొరకు మాత్రమే ఉపయోగపడుతుంది గనుక పత్రికలో పెట్టుబడిదారులు, ప్రభుత్వం, ఇచ్చే ప్రకటనలకు ఈ పత్రికలో స్థానం లేదని మరోసారి తెలియజేస్తున్నాం.

ఈ సమాజంలో జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదని ప్రతీవారికి స్త్రీ-పురుష, గ్రామీణ-పట్టణ, ధనిక-బీద తేడా లేకుండా ప్రతీ ఒక్కరికి కలిగి ఉన్న జ్ఞానం సమాజమే ఇచ్చింది గనుక ఆ సమాజాభివృద్ధి కోసమే ఆ జ్ఞానాన్ని ఉపయోగించాలని, వ్యక్తిగత లాభాలకు, దోపిడీకీ, అన్యాయానికీ అధర్మానికీ కాదని, పేటెంట్ హక్కులు, మేధో సంపత్తి హక్కులు లాంటివి దోపిడి సమాజానికి మాత్రమే ఉపయోగపడ్తాయని లోకవిద్య ప్రపంచం గాఢంగా నమ్ముతుంది. అందుకే ఇందులోని వ్యాసాలు, వార్తలు, ఏవైనా సరే ఎవరైనా, ఎక్కడైనా, ఏ సందర్భంలో నైనా చెప్పడానికి, పునఃప్రచురించడానికి సర్వహక్కులు ఈ సమాజానికే అంకితం చేస్తున్నాం.

ఇది ప్రజల పత్రిక గనుక ప్రజలే ఈ పత్రికకు కావలసిన వ్యాసాలు, విశ్లేషణలు, ప్రతిపాదనలు పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. లోకవిద్యకు, లోకవిద్య సమాజానికి, లోకవిద్యాధరుల వికాసానికి తోడ్పడే ప్రతీ విషయాన్ని ప్రచురిస్తామని ప్రజల మద్దతు మేరకు పత్రిక పేజీలు పెంచడమే కాకుండా, సంఖ్యను కూడా పెంచుతామని, దానికి దోహదపడవలసిందిగా తమ ఆర్థిక సహాయాన్ని వెంటనే పంపించవలసిందిగా సంపాదక వర్గం మిమ్మల్ని కోరుతుంది. ఈ పత్రికను చదవడంతో పాటు విస్తృతంగా ప్రచారం చేయవలసిందిగా సంపాదక వర్గం విజ్ఞప్తి చేస్తోంది.

## జయప్రదంగా జరిగిన చేనేత సమాఖ్య 5వ రాష్ట్ర మహాసభలు

ప్రకాశం జిల్లా చీరాలలో అక్టోబరు 14, 15 తేదీలలో చేనేత జనసమాఖ్య 5వ రాష్ట్ర మహాసభలు జయప్రదంగా ముగిశాయి. అక్టోబరు 14న చీరాలలో వూటుకూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వివిద ప్రజాసంఘాల నాయకులు హేమసుందరరావు, దుడ్డు వెంకటరావు, బక్కా జయరామిరెడ్డి తదితరులు మహాసభకు సందేశం ఇచ్చారు.

సహకార ఉద్యమ తీరుతెన్నుల పై తడ్క యాదగిరి, అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పూర్వం నిజాం స్టేట్‌లో సహకార వ్యవస్థ లాభాలు ఆర్జించిందని, ఆప్కో ఏర్పాటు అనంతరం సహకార వ్యవస్థలో రాజకీయ జోక్యంతో, ప్రభుత్వ విధానాల వలన చేనేత రంగం కుచించుకుపోయిందని, చేనేతరంగానికి మేలు కన్నా ఆప్కోవల్ల కీడే జరిగిందని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు చేనేత వృత్తిదారులు, కార్మికులు చేనేత జన సమాఖ్య ఐక్య పోరాటాలు చేసిందని ఈ మహాసభ ఈ సవాళ్లను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి చర్చించాలన్నారు.

సహకారరంగం తీరుతెన్నులపై కె.జె. రామారావు మాట్లాడుతూ, ఈ దేశంలో జాతీయోద్యమ కాలంలో బ్రిటీష్ వారి మిల్లు ఉత్పత్తులు కారణంగా చేనేతరంగంలో సంక్షోభం తలెత్తిందని, దీనికి వ్యతిరేకంగా గాంధీ చేనేతరంగం నుండి రాట్నం గుర్తుగా జాతీయోద్యమం సహకార వ్యవస్థ ఉనికిలోకి వచ్చాయని తెలిపారు. దేశంలో మిగతా రాష్ట్రాలలో ఒక్క గుజరాత్‌లోని ఆనంద్ ప్రయోగం తప్ప మిగతా ప్రాంతాలలో చేనేత రంగంలో సహకార ఉద్యమం విఫలం అయ్యిందని, దీనికి కారణాలు అన్వేషించి తిరిగి సహకార ఉద్యమం ద్వారానే చేనేతను అభివృద్ధిచేయాలని సూచించారు.

ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో లాభాల కోసం జరిగే ఆధునిక యంత్రాల పై భారీ పెట్టుబడితో జరిగే ఉత్పత్తి కొద్దిమంది కార్మికులకు మాత్రమే ఉపాధి కల్పిస్తుందని, దీనికి ప్రత్యామ్నాయంగా చేనేత వృత్తిదారుల ప్రయోజనాలు, ఉపాధి గ్యారంటీ కావాలంటే, గుజరాత్ 'ఆనంద్' బాటలో సహకారోద్యమంగా పురోగమించాలని సూచించారు.

ప్రపంచీకరణ చేనేతరంగం పై పొ॥ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచీకరణ అనేది కొత్తది కాదని 19వ శతాబ్ది చివరి నుండి వుందని వివరించారు. బ్రిటీష్ వారికాలంలో పరాయి దేశస్తులు చేనేతరంగం పై ఆంక్షలు విధించి మిల్లు గుడ్డను చవకగా తెచ్చి దేశంలో మార్కెట్ చేయడంతో సంక్షోభం ఏర్పడింది. దీనికి వ్యతిరేకంగా ఆనాడు జాతీయోద్యమంలో భాగంగా రాట్నం గుర్తుగా స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాం.

ఆఫ్రికా, సౌత్ అమెరికా, నేడు మనదేశంలో ప్రపంచీకరణ విధానాల ఫలితంగా మరల చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. 1985 నుండి నూతన టెక్స్‌టైల్ పాలసీ, మీరాసేథి కమిటీ, సత్యం కమిటీ నూతన ఆర్థిక విధానాలు 22 రకాల రిజర్వేషన్లు 11 రకాలకు తగ్గించడం, హంక్‌యార్న్ సరఫరా 50శాతం అమలుచేయకపోవడం, నూలురేట్లు పెరగడంతో సంక్షోభం తీవ్రతరమై అనేకమంది చేనేత వృత్తి దారులు ఉపాధికోసం వలస పోయారు. ఇంకోపక్కన మిల్లు, పవర్‌లూం రంగానికి పెద్ద ఎత్తున రాయితీలు కల్పించి మిల్లు, పవర్ మగ్గాలు, నేటికాలంలో సెజ్‌లు, జెట్ మగ్గాలు పరిస్థితి చేనేతరంగం మరింత క్షీణించడానికి దారితీసాయి.

ఆప్కోలాంటి కేంద్రీకృత సంస్థలు రాజకీయ జోక్యంతో నిధులు కేటాయించకుండా, సంక్షేమ పథకాలు నామ మాత్రంగా అమలుచేసి సహకార వ్యవస్థను భ్రష్టుపట్టించడంతో చేనేత వృత్తిదారులకు రక్షణ లేకుండా పోయింది.

ఈనేపథ్యంలో ప్రస్తుత ప్రపంచీకరణ విధానాలు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, చేనేతరంగం అభివృద్ధి ఆటంకంగా వుందని దీనికి ప్రత్యామ్నాయంగా వికేంద్రీకరణతో సహకార రంగంలో ఉత్పత్తి మార్కెట్ ప్రజల సహకారంతో నడపడం ద్వారానే చేనేతరంగం మనుగడ సాధ్యమని వివరించారు. 15-10-2012న ఉదయం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు కేరళ, ఉత్తర ప్రదేశ్ తమిళనాడు ఆయా రాష్ట్రాలలో చేనేతరంగం దుస్తితిని వివరిస్త చేనేత పరిరక్షణకు దేశవ్యాపితంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.

ప్రపంచ ఆర్థిక సంక్షోభం చేనేత గూర్చి ప్రొ॥ వంశీచరణ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభం కోసం పెట్టుబడి పెడుతుంది. ముడిసరుకులు ఇచ్చి ఉత్పత్తి చేయించుకొని, మన శ్రమ విలువ తక్కువగా చూపించి, శ్రమ విలువనుకాజేస్తాడు. వ్యవసాయంలో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వేయటానికి అప్పులు చేసి పంట పండిస్తారు. రుణాలు బ్యాంకుల నుండి లేదా వడ్డీ వ్యాపారుల నుండి తెస్తారు. ఉత్పత్తి చేసిన సరుకు తిరిగి వ్యాపారికి అమ్ముతారు. రైతుకొచ్చే ఆదాయం, వడ్డీ వ్యాపారి లాభం, షావుకారు లాభంపోను రైతుకు పెట్టుబడి కూడా రావడం లేదు. ఈవిధంగా రైతులు, చేనేత వృత్తిదారులు ఉత్పత్తి చేసే విలువ కన్నా తక్కువ ఇచ్చి అదనపు విలువను పెట్టుబడి దారులు, వ్యాపారులు కాజేస్తున్నారు. ఈనాడు అభివృద్ధి పేరుతో రైతుల భూములు కాజేస్తున్నారు. ఇది ఆస్తి దోపిడి అనొచ్చు. 90 శాతం పాలసీలు పెట్టుబడిదారీ వర్గం, భూస్వాములు, మధ్యతరగతి వర్గం ప్రయోజనాల కొరకే వున్నాయి. మెజారిటీ ప్రజలకు కొన్ని తాయిలాలు ఇస్తున్నారు. ఉపాధి హామీ పథకం ఇందిరమ్మ ఇళ్ళపథకం ఆరోగ్యశ్రీ పథకం ఉన్నత విద్యలో రాయితీలు ఇస్తున్నారు. పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభాలు అనివార్యం పర్యావరణ సంక్షోభం, ఆహార భద్రత సంక్షోభం, రాజకీయ సంక్షోభం అమెరికా డాలర్ బలహీనపడటం ఈ సంక్షోభాలకి సంకేతాలే. చైనా ఆర్థికంగా బలపడి పెద్ద ఎత్తున అమెరికా, ఇతర దేశాలలో తన వస్తువులను చవకగా సరఫరా చేస్తోంది. అమెరికాలో అలాస్కాలో పెట్రోలు నిల్వలున్నాయి. అయినా తన నిల్వలను వెలికి తీయకుండా ఇరాక్‌ని ఆయిల్ కోసం ఆక్రమించింది. కార్మికులు సంఘటితం అయి జీతాలు పెరిగితే లాభాలు తగ్గుతాయి. లాభాలు తగ్గితే పెట్టుబడిదారుల్లో సంక్షోభం వస్తుంది. లాభాలు ఎక్కువ వస్తే ప్రజలకు కొనుగోలు శక్తి తగ్గి మిగులు ఉత్పత్తి సంక్షోభంలో పడుతుంది. దోపిడీ వ్యవస్థలో సంక్షోభాలు అనివార్యం. 1929లో మహాసంక్షోభం వచ్చింది. ఈ సంక్షోబాల కారణంగా రెండు ప్రపంచ యుద్ధాలు, నేడు జరుగుతున్న ఇరాక్, ఆఫ్ఘన్ యుద్ధాలు 1940-73 మధ్యకాలంలో కార్మికులకు పెట్టుబడి దారులకు మధ్యన ఒప్పందం జరిగింది. అయినా 1960-70 ల కాలంలో లాభాలు పడిపోయి సంక్షోభం వచ్చింది. సంక్షేమ రాజ్యాన్నీ రద్దు చేసి నిధులు కోత విధించారు. నిరుద్యోగాన్ని పెంచారు. లాభాలు పెరిగాయి. పెట్టుబడి పై వడ్డీ ఆదాయం గణనీయంగా పెరిగింది. రియల్ ఎస్టేట్, భూమి విలువలు ఒకసారిగా పెరిగాయి. ఆస్తి దోపిడీ సెజ్‌ల రూపంలో వచ్చింది. దేశంలో మహారాష్ట్ర తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తుల దోపిడి తీవ్రమై సంక్షోభం తీవ్రతరమైంది. వ్యవస్థ నిలబడాలంటే కార్మికులకు జీతాలు ఇవ్వాలి. కార్మికులు ఉద్యమించినపుడే దీనికి పరిష్కారం లభిస్తుంది.

1980 ల నుండి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు కంప్యూటరీకరణ, ఆర్థిక సంస్కరణల అమలుతో పేదలకు వ్యతిరేకమైన పాలసీలు వచ్చాయి. కాబట్టి ఈ సంక్షోభం నివారించాలంటే రైతులు, కార్మికులు, వృత్తి పనివారు ఉద్యమించాలి. ప్రభుత్వంపై ఆధారపడి వారు విదిల్చే తాయిలాల కన్నా వికేంద్రీకృత సహకార సంఘాల ద్వారా ఐక్యంగా వుండి ఉద్యమించడం ద్వారానే మన భవిష్యత్ గ్యారంటీ వుంటుంది. దోపిడీని ప్రశ్నించడం, ఉద్యమాలు చేయడం, సహకార వ్యవస్థగా పటిష్టంగా తయారై ప్రజల సహకారంతో ఎదుర్కోవడం దీనికి పరిష్కారం అన్నారు.

చేనేత రంగంలో రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాలు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల నుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభల నూతన కార్యవర్గం-అధ్యక్షులుగా వీర నాగేశ్వరరావు, కార్యదర్శిగా రామ్మోహన్, ఉపాధ్యక్షులుగా భాస్కర్, సహాయ కార్యదర్శులుగా పట్టె సాంబశివరావు, నీలకంఠం,కోశాధికారిగా కన్నాహనుమంతరావులు ఎన్నికయ్యారు.

చేనేత రిజర్వేషన్లు 50%, హంక్ యార్న్ సరఫరా, సహకార సంఘాల ఏర్పాటు, జనతా వస్త్ర పథకంపై తీర్మానాలు ఆమోదించారు.

- చీరాల ప్రతినిధి

# విద్యుత్ సంక్షోభం - ప్రజల ప్రత్యామ్నాయం

కేంద్రీకృత నీటివనరులు, కేంద్రీకృత ఉత్పత్తి, సాధనాలు, కేంద్రీకృత పంపిణీ వ్యవస్థలు ఏ కారణంచేతనైనా ఆగిపోతే ఏంజరుగుతుందో 30 మరియు 31 జూలై 2012 నాడు అంధకారంలోకి నెట్టబడిన సుమారు 22 రాష్ట్రాలతో సహా కలకత్తా, ఢిల్లీ ప్రజలతో పాటు భారతదేశమంతా చూడటం జరిగింది. రైళ్ళాగిపోయాయి. మంచినీటికి కూడా ఎద్దడి ఏర్పడింది. పోయిన రెండు దశాబ్దాలలో మనరాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏ దిశగా ఉందంటే పోలీసు కాల్పులదాకా వెళ్ళింది. లాఠీ చార్జీలు మామూలైపోయాయి. ఈ కేంద్రీకృత విద్యుత్ తయారీ ప్రభుత్వ విధానం. బొగ్గుతోనూ, గ్యాస్‌తోనూ, ప్రవహించే నీటితోనూ ఉత్పత్తి చేసే ప్రస్తుత విద్యుత్తు వాతావరణ కాలుష్యంతో పాటు ప్రజల నడ్డి విరిచేదిగా ఉంది.

రాష్ట్రంలో విద్యుత్ కొరత బారినపడని ప్రజలు లేరంటే అతిశయోక్తి లేదు. ఆర్థిక స్థోమత కలిగిన వారు జనరేటర్స్, ఇన్‌వర్టర్స్ పెట్టించుకుంటే సామాన్య, మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. పరిశ్రమలు, వ్యవసాయరంగం విద్యుత్ కొరత పెరిగిపోయి కార్మికులకు ఉపాధిలేక రైతాంగం దివాలాతీస్తోంది. సకాలంలో వర్షాలు కురవక రిజర్వాయర్లు నిండకపోవడంతో జలవిద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం, రాష్ట్రంలో గ్యాస తవ్వకం ద్వారా సహజ వాయువు లభిస్తుందని గ్యాస్ ఆధార విద్యుత్ కేంద్రాలు స్థాపిస్తే గ్యాస్ పై తవ్వకాలు సరిగ్గా జరపక, అధిక రేట్లకు గ్యాస్ కొనుగోలు చేయాలని రిలయన్స్ కంపెనీ వత్తిడుల కారణంగా గ్యాస్ అందక గ్యాస్‌పై ఆధారపడిన విద్యుత్ యూనిట్లు నిలిచిపోయాయి.

కోల్‌గేట్ కుంభకోణంలో అనేక ప్రవేట్ కంపెనీలకు బొగ్గుబావులు కేటాయించడం, ఓపెన్ కాస్ట్‌మైనింగ్ పేరుతో విచ్చల విడిగా బొగ్గు తవ్వకాలు తెలంగాణా లాంటిచోట్ల పర్యావరణ ముప్పుకు దారితీస్తున్నాయి. బొగ్గుపై ఆధారపడిన థర్మల్ కేంద్రాలు ద్వారా వచ్చే బూడిద వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడం. పర్యావరణానికి ముప్పుగా పరిణమించాయి. (విజయవాడ, పరవాడ)

అభివృద్ధి చెందిన దేశాలు (అమెరికా) తమవద్ద గల సహజ వనరులు వెలికి తీయకుండా (బొగ్గు, గ్యాస్, ఆయిల్) ఇతర దేశాల నుండి వనరులు తరలించుకు వెళుతున్నాయి.

అణువిద్యుత్‌పై ఆధారపడిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు జపాన్‌లో ఫుకుషిమా ఘటన తర్వాత అణువిద్యుత్ కేంద్రాలు మూసివేయాలని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అణువిద్యుత్ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, దీర్ఘకాలం పట్టడం, చిన్నపాటి మానవ తప్పిదాలు పెను ప్రమాదానికి దారితీసి ఇళ్ళు, భూమి, పర్యావరణం, ఆయాప్రాంతాలలోని నీరు, భూమి, గాలి కలుషితం అవడం దీర్ఘకాలం ఆప్రాంతాలను విడిచి పెట్టాల్సి రావడం ఈ విధ్వంసం నుండి బయట పడేందుకు అయ్యే వ్యయం చూసి ఈనాడు ప్రపంచంలోని మెజారిటీ దేశాలు అణువిద్యుత్ కేంద్రాలను త్వరలో మూసివేయాలని, గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలుగా మార్పు చేస్తున్నాయి. అంతేగాక అణువిద్యుత్ పరిశ్రమ వర్గాలు పేదదేశాలలో అభివృద్ధి పేరుతో అణువిద్యుత్ కేంద్రాలు ఏర్పాటుకు ఉదారంగా అప్పులు ఇస్తామని, మూడవ ప్రపంచదేశాలలోని పాలకులను వత్తిడిచేసి ప్రమాదకరమైన అణువిద్యుత్ యంత్రాలు, పరికరాలు అంటగడ్తున్నారు.

ప్రత్యామ్నాయ వనరులైన సోలార్ పవర్, పవన విద్యుత్, బయోమాస్ లాంటి వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం వున్నా, అణువిద్యుత్ కేంద్రాల ద్వారా తప్ప విద్యుత్ అభివృద్ధికి వేరే మార్గం లేదని కృత్రిమ కొరతలు సృష్టించి, అణువిద్యుత్ కేంద్రాల ఏర్పటుకు తప్ప వేరే వాటికి నిధులు అందించడంలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో 2010-11 నాటికి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్య రాష్ట్ర థర్మల్ 5092 మె.వా. జలవిద్యుత్ 3829 మె.వా. ద్వారా మొత్తం 8921 మె.వా. కేంద్రప్రభుత్వ థర్మల్ కేంద్రాల ద్వారా (ఎన్.టి.పి.సి) 3047 మె.గా. సహజవాయువు ద్వారా 2494 మె.వా. ఇతరం కలిసి మొత్తం 15756 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అయ్యింది.

ఇందులో గృహ వినియోగదారులు 18%, పారిశ్రామికరంగం 27%, వ్యవసాయ రంగం 25% పంపిణీ నష్టాలు 16%, మిగతా రైల్వే, వ్యాపార తదితర వున్నాయి. వ్యవసాయరంగంలో ఉచిత విద్యుత్ సరఫరా చేయడం, మీటర్లు లేకపోవడంతో అంచనాలు ఎక్కువ చేసి చూపించి పంపిణీ నష్టాలు తక్కువ చూపిస్తున్నారు.

పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం ఏప్రిల్ 2011, ఫిబ్రవరి 2011 మధ్య పీక్ డిమాండ్ 12018 మె.వా వుండగా అందుబాటులో 11232 మె.వా వుంది. పీక్ డిమాండ్ లోటు 6.5%. ఇదే సమయంలో రాష్ట్రంలో 70860 మి.యూ విద్యుత్ అవసరంకాగా 68577 మి.యూ లభించింది. లోటు 3.2 శాతం మాత్రమే . 2011 ఫిబ్రవరి నెలలో 6665 మి.యూ విద్యుత్ అవసరంకాగా 6595 మి.యూ విద్యుత్ సరఫరా చేయబడింది. లోటు 1.1% మాత్రమే అయితే ఈలోటును ఎక్కువ చేసి, రాబోయే కాలంలో విద్యుత్ కొరతకు తీర్చేందుకు 63 థర్మల్ కేంద్రాలు, 33 సహజ వాయువులో నడిచే కేంద్రాలు, జలవిద్యుత్-3, అణుశక్తి విద్యుత్ కేంద్రాలు-2, సాంప్రదాయేతర - 16 మొత్తం 118 కేంద్రాల ద్వారా 77842 మె.వా ఉత్పత్తికి ప్రతిపాదనలు సిద్ధంచేసారు.

ఈనాడు అందుబాటులో వున్న 16 వేల మె.వాలో రిజర్వాయర్లలో నీరు చేరకపోవడం, కృత్రిమగ్యాస్ కొరత సృష్టించి, గ్యాస్ సరఫరా చేయకపోవడం, బొగ్గు నిల్వలు తగ్గిపోయి విదేశాల నుండి బొగ్గు దిగుమతులు చేసుకోవడంతో పంపిణీ నష్టాలు (16శాతం) 3 వేల మె.వా. వరకు కొరత వుంది.

విద్యుత్ ఉత్పత్తి పంపిణీలో పాలకుల ప్రాధాన్యతలే వేరు. పారిశ్రామిక వర్గాలకు సబ్సీడీపై విద్యుత్ సరఫరా, ప్రజలపై సర్ చార్జీలు, ధరలు పెంచడం, రోజుకు ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తారనే విషయంలో పారదర్శకతలేదు. అయిన వారికి వెండికంచాల్లో, కానివారికి ఆకుల్లో అన్నట్లుగా వుంది.

ప్రత్యామ్నాయ మార్గాలున్నా ప్రభుత్వం అటువైపు తొంగిచూడడం లేదు. దేశంలో గుజరాత్ సూర్యకాంతి నుండి విద్యుత్ ఉత్పత్తి చేయడంలో ముందుంది. సౌరవిద్యుత్ ఉత్పత్తి వ్యయం గతంలో ఎక్కువగా ఉండేది. సౌరవిద్యుత్ పరికరాల ఉత్పత్తికి ప్రభుత్వం సహకారం అందిస్తే ఈ ఖర్చులు తగ్గించుకోవచ్చు. సోలార్ ప్యాన్‌ల్‌ను కాల్వలపై, నదులపై ప్రభుత్వ కార్యాలయాలపై ఏర్పరచడం ద్వారా భూసేకరణను నివారించవచ్చు. గుజరాత్ ప్రభుత్వం ఆపనిచేసి చూపించింది.

పవన విద్యుత్ ఉత్పత్తిలో పొరుగుదేశమైనా చైనా గత 9 సం॥ క్రితం నుంచి నేటి వరకు 62499 మె.వా. ఉత్పత్తి చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 15000 మె.వా వరకు పవన విద్యుత్‌కు అవకాశాలున్నాయి. డిసెంబరు 2011 వరకు దేశంలో 16000 మె.వా. పవనవిద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే తమిళనాడు 6613 మె.వా. గుజరాత్ 2641 మె.వా., కర్నాటక 1852 మె.వా. ముందంజలో వున్నాయి. చిత్తూరు జిల్లా చంద్రగిరి నుండి అనంతపూర్ వరకు కొండ ప్రాంతాల్లో పవన విద్యుత్ ఏర్పరచవచ్చు.

సోలార్‌ప్యానెల్ తయారీకి ప్రభుత్వ ప్రోత్సహం ఇస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాల్వలు, నదులు, కొండప్రాతాలు, ఫ్రభుత్వ కార్యాలయాలపైన సోలార్ ప్యానెల్స్ ఏర్పరిస్తే భూసేకరణ గణనీయంగా తగ్గి మనకు కావల్సిన కరెంటు పవన, సోలార్ వ్యవస్థల ద్వారానే భర్తీ చేసుకోవచ్చు. ప్రభుత్వం ఆపనిచేయడం లేదు కనుక ప్రజలే ఈవైపు ప్రభుత్వం చర్యలు తీసుకునేటట్లు చేయాల్సి వుంటుంది.

1991 కి ముందు, తర్వాత ప్రభుత్వం అనుసరించే అభివృద్ధి నమూనాలో మార్పులు ఇందుకు ఆటంకంగా వున్నాయి. 1991 కి ముందు ప్రజల అందరికోసం ప్రభుత్వరంగంలో అభివృద్ధి చేసిన ప్రస్తుత వ్యవస్థలు విద్య, ఆరోగ్యం, కరెంటు, రోడ్లు, నీటి ప్రాజెక్టులు 1991 తర్వాత ప్రయివేటు వ్యక్తుల చేతిలోకి వెళ్ళిపోయి ప్రభుత్వ వనరులు ప్రయివేట్, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకనుకూలంగా మలచబడుతున్నాయి.

ఈనాడు సోంపేట, కాకరపల్లి, సెజ్‌లు రోడ్ల విస్తరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భంధంగా భూసేకరణ చేస్తూ, అభివృద్ధి పేరుతో రియల్‌దందాను అమలుచేస్తూ ప్రజల పై దాడులకు పూనుకొంటున్నది. దీనివలన భూములు, ఉపాధి కోల్పోయి నిర్వాసితులుగా మారి దుర్భరమైన బ్రతుకు లీడుస్తున్న పరిస్థితి వుంది. ఇంకొకపక్కన సహజవనరులైన గ్యాస్, బొగ్గు, బాక్సైట్, నీరు, తరంగాలు, టెలిఫోన్ ప్రజలందరికి చెందిన వాటిని లక్షల కోట్ల రూ॥ విలువగల వనరులను అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన బడా కంపెనీలతో చేయకలిపి కొల్లగొట్టేందుకు పధకాలు రచిస్తున్నారు. లక్షల కోట్ల రూ॥ల ఆదాయం వినియోగించి ప్రజల అభివృద్ధికి దోహదపడడం కాకుండా మన పర్యావరణానికి ముప్పు కలిగే చర్యలకు పూనుకొంటున్నారు.

దేశభక్తులైన ప్రజలు, మేధావులు ఈచర్యలను అడ్డుకొని, కొద్దిమంది కోసం ప్రజలందరికి చెందిన వనరులను వినియోగించడం కాకుండా, ప్రజలందరికి ప్రయోజనం కలిగించే విధానాలను చేపట్టవలసిందిగా ఉద్యమించాలి.

విద్యుత్ రంగంలో కామన్‌గ్రిడ్‌తో సంబంధం లేకుండా సౌర, పవన విద్యుత్ కేంద్రాలు స్థానికంగా నెలకొల్పి, ఏఏ ప్రాంతాల్లో ఏర్పరిస్తే ఆయాచోట్ల ప్రజలకు గ్రిడ్‌తో సంబంధం లేకుండా ప్రజలే నిర్వహించుకునేటట్లుగా శిక్షణ ఇవ్వాలి.

వ్యవసాయరంగంలో పాత మోటార్ల స్టానే, విద్యుత్ ఆదాచేసే ఆధునిక మోటార్లు అమర్చడం దీనికి ప్రజలకు ఋణాలు, ప్రోత్సహకాలు ఇవ్వడం, ఇళ్ళలో వాడే ఎక్కువ శక్తి తీసుకునే బల్బులకు బదులు, తక్కువ శక్తిగల ఎల్.ఇ.డి. బల్బులు వినియోగించడం, ప్రభుత్వరంగంలో బారీ వినియోగం పై ఆంక్షలు చర్యల ద్వారా 3వంతులు విద్యుత్‌ను ఆదాచేయడం, వ్యాపార నష్టాలను తగ్గించే చర్యలు, చేపట్టాలి. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజిల నుండి బయటకు వస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులతో పెట్టుబడులు పెట్టించి, విద్యార్థులకు ఋణాలు ఉదారంగా మంజూరుచేసి, ఈ బృహత్తర కర్తవ్యాన్ని అప్పగించి అనేకమందికి ఉపాధి కల్పించవచ్చు. సాంకేతిక నిపుణులు లక్షలాదిగా అందుబాటులో వున్నారు. గ్రిడ్‌తో సంబంధం లేకుండా వికేంద్రీకృత పవన, సోలార్ వ్యవస్థలను లక్షలాదిమంది ఇంజనీరింగ్ విద్యార్థుల ద్వారా పెట్టుబడులకు వినియోగించుకోవడం వలన విద్యుత్, ఉత్పత్తి స్వయం సమృద్ధిని సాధించడమే గాక దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విద్యుత్‌ను అందించవచ్చు. పాలకులు ఈ అభివృద్ధి నమూనా అమలుచేయకపోతే ప్రజలే ముందుకు వచ్చి తమకు అందుబాటులో వున్న వనరులను వినియోగించి కొన్ని ప్రాంతాల్లో నమూనాను ప్రయోగాత్మకంగా అమలుచేసి స్వయం సమృద్ధితో పాలకులపై వత్తిడి తేవాల్సి వుంది. దీంట్లో భాగంగానే విదేశీ కంపెనీలు వనరులను కొల్లగొట్టే విధానాన్ని ఓడించి దేశ ప్రజల ప్రయోజనాలను పరిరక్షించగలుగుతాం

అందరికోసం ఏర్పరచిన వ్యవస్థ (విద్యుత్)ను ప్రజలకు అందించకుండా కొద్దిమందికి లాభకరంగా వినియోగిస్తున్న విధానాన్ని నిరసించాలి.

ఈనాటి అభివృద్ధి నమూనా కేంద్రీకృతంగా ఉన్న వేలాది మంది కార్మికులు కాకుండా వికేంద్రీకరించిన యూనిట్ల ద్వారా 100 నుండి 200 మంది నిపుణులతో ఉపాధి కల్పించే స్థానిక ఆధునిక వ్యవస్థ అమలులోకొస్తుంది. అందరికోసం ఈఅభివృద్ధిని ఉపయోగించవచ్చు. లాభాపేక్ష కల్గి, అధిక ధరలకు కరెంటు, గ్యాస్, ఉత్పత్తిచేసి ప్రజల పైనే భారం కేంద్రీకృత వ్యవస్థ వేస్తుంది. సర్వీస్ టాక్సులు, సర్‌చార్జీలు, ఆయిల్ ధరలపెంపు అంతిమంగా అన్ని వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తమ నిజ వేతనం యొక్క విలువను కోల్పోతున్నారు. వికేంద్రీకరణతో ఉత్పత్తులు పెరుగుతాయి. ధరలు తగ్గుతాయి.

ప్రజలందరికి మేలుచేసే వికేంద్రీకరణ అభివృద్ధి నమూనాను చేపట్టే విధంగా సోలార్, పవన, బయోమాస్ పరికరాలపై ఎటువంటి పన్నులూ వేయకుండా సబ్సిడీలపై ఇవ్వాలని ప్రజలు ఆందోళన చేయడం తప్ప వేరు మార్గం లేదు. ఈ పద్ధతిలోనే ప్రజల ఉపాధికి గ్యారంటీ వుంటుంది. ఆర్థిక భారం నుండి ప్రజలు విముక్తులవుతారు. దేశాన్ని స్వయం పోషకంగా తీర్చిదిద్ద గలుగుతాం.

**- టి నారాయణరావుతో కె.జె. రామారావు**

**జ్ఞానం లాభాలకోసం కాదు.**

# ఉత్తరాంధ్రలో లక్షల కోట్ల రూ॥ల విలువైన అల్యూమినియం అక్రమ తరలింపుకి వ్యతిరేకంగా పోరాడండి

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ జిల్లాలో అరకు, చింతపల్లి మండలాల్లో కొండల అడుగున దేశంలోనే నాణ్యమైన అత్యంత విలువైన బాక్సైట్ ఖనిజం వున్నట్లు, సర్వేలో తేలింది.ఈ బాక్సైట్‌ను తవ్వి తీసి శుద్ధిచేసి అల్యూమినియం తయారు చేస్తారు. విశాఖపట్టణం జిల్లాలో 10 మండలాల్లో 5 లక్షల మంది గిరిజనులు నివసించేది ఈ ప్రాంతం. ఈ ప్రాంతం షెడ్యూల్ ఏరియా. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఇతరులు ప్రవేశించడం కాని, తవ్వకాలు జరపడం కానీ నిషిద్ధం. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం షెడ్యుల్ ఏరియాలోని భూమి, ప్రాంతం అక్కడి వనరులు గిరిజనులకే చెందుతాయి.

రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన పాలకులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి అరకు ప్రాంతంలో 50 మిలియన్ టన్నులు ఖనిజం వెలిగితీసేందుకు జిందాల్ కంపెనీతో, చింతంపల్లి ప్రాంతంలోని 550 మి.టన్నులు వెలికితీసేందుకు ఆంధ్రాక్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇక్కడి వెలికితీసే అల్యూమినియం విలువ లక్షా 86 వేలకోట్ల రూపాయలుగా అంచనా వేసారు. ఇక్కడ తవ్వకాలు జరిపితే విశాఖ జిల్లాలో ప్రవహించే 3 నదులు, ఇక్కడ నివశించే 5 లక్షల మంది గిరిజనులు ఉపాధి కోల్పోయి నిరాశ్రయలుగా తరలివెళ్ళే పరిస్థితి ఏర్పడుతుంది.

ఈప్రాంతంలో తవ్వకాలు జరిపితే అరకు, చింతపల్లి మండలాల్లో నీటి వనరులు అదృశ్యం అయి, త్రాగునీరు లభించక పర్యావరణ పరంగా తీవ్రమైన విధ్వంసం జరిగే ప్రమాదముంది.

ఈ ప్రాంతంలో గ్రామగ్రామానా గిరిజనులు సభలు జరిపి బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా తీర్మానం చేసారు. విశాఖ జిల్లా పరిషత్ బాక్సైట్ తవ్వకాలు, జరపరాదని, ఒప్పందాలు రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నా, జిందాల్, ఆంధ్రాక్ కంపెనీలు బాక్సైట్ తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున పోలీసులు క్యాంపులేసి కూంబింగ్ జరుపుతూ అమాయకులైన గిరిజనుల మానప్రాణాలను హరిస్తున్నారు. నక్సలైట్ల పేరుతో ప్రజలపై దాడులు చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించారు. బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్న వారిని నక్సలైట్ ముద్రవేసి నిర్మూలించాలని పథకం రచిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఈ కంపెనీలు పెద్ద ఎత్తున విరాళాలు ముట్టచెప్పాయి.

గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు బ్రిటీష్ వారికాలంలో అల్లూరిసీతారామరాజు నాయకత్వాన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. స్వాతంత్ర్యానంతరం దేశీయ పాలకుల ఆదివాసి వ్యతిరేక విధానం గిరిజనేతరులు రూపంలో వడ్డీ వ్యాపారం, అటవీ ఉత్పత్తుల దోపిడీ అటవీ ప్రాంతాల ఆక్రమణలకు వ్యతిరేకంగా పోరాడారు. నేటికి పోరాడుతున్నారు.

గిరిజన ప్రాంతాలకు బయట సమాజంలో పౌరసమాజం రాజకీయపార్టీలు ఈ దోపిడిని ప్రశ్నించకుండా ఎదిరించకుండా ఈ విధ్వసం, దోపిడిని నిరోధించడం సాధ్యంకాదు. మధ్యతరగతి, మేధావి వర్గాలు సర్వీస్ సెక్టర్ వైపు ఆశగా చూస్తూ, అన్యాయమని తెలిసినా, అన్యాయమంటే తమకొచ్చే అవకాశాలు రావేమో అని వెనకడుగు వేస్తున్నారు. కిందివర్గాలకు ఉపాధి హామీలు, 2 రూ. కిలోబియ్యం, ఆరోగ్యం లాంటి సంక్షేమ పథకాలు ఆపేస్తారోనని భయపడ్తున్నారు. గిరిజన ప్రాంతాలు కాకుండా గిరిజనేతరులుగా వున్న బయటి సమాజం వాస్తవాలు పూర్తిగా తెలియక పోవడం, ప్రభుత్వాల ఎడల భ్రమలు కారణంగా బహుళ జాతి సంస్థల దోపిడీని ప్రశ్నించలేని పరిస్థితి. పత్రికారంగం, టీవి ఛానల్స్ ద్వారా ప్రజలలో తప్పుడు భావాలు వ్యాపింపచేస్తూ, తప్పుడు సంస్కృతిని, ప్రజల మధ్య వైరుద్యాలు పెంచే సంబంధాలను సీరియల్స్‌గా చూపిస్తూ ఏరూపంలో నిరసన తలెత్తకుండా సాంస్కృతికంగా అణచివేస్తున్నారు.

ప్రజలందరికి చెందిన విలువయిన ఖనిజ వనరులు, గ్యాస్, ఆయిల్‌ను దేశద్రోహులు, దొంగలు, తరలించుకు పోతుంటే ప్రేక్షకుల్లా చూస్తున్న స్థితిని బద్దలు కొట్టాలి.

వీరులు చరిత్రను నిర్మించరు. విశాల ప్రజారాసుల్ని చైతన్య వంతులు చెయ్యకుండా వారిని ఆందోళనలోకి సమీకరించ కుండా ఈదోపిడిని నివారించలేం. బైలదిల్లా ఇనప ఖనిజం రైలు మార్గం వేసి మరీ తరలించారు. అల్యూమినియం, ఆయిల్, గ్యాస్, బొగ్గులాంటి సహజ వనరుల్ని తరలించుకుపోతే రేపు మనకు కావల్సినపుడు చింతించినా ప్రయోజనం లేదు. 3వ ప్రపంచదేశాల్లో ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికాలో అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా, బ్రిటన్, రష్యాలు, ఏవిధంగా కొల్లగొట్టారో, తిరగబడిన ప్రజల మధ్య విభేదాలు కల్పించి కిరాయి సైన్యాలు సృష్టించి ప్రజల మధ్య కొట్లాటపెట్టి దోచుకుపోయారు. ఇక్కడ కూడా అదే విధానాల్ని అమలుచేస్తున్నారు. చారిత్రకంగా బ్రిటీష్ వారి దోపిడీని ప్రశ్నించి తిరగబడ్డ ప్రజలు ఈనాడు ఆ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశిద్దాం.

**- లోకవిద్య ప్రతినిధి**

# సెప్టెంబరు 28,30 తేదీలలో మధ్యప్రదేశ్ సింగ్రోలిలో జయప్రదంగా జరిగిన ప్రథమ లోకవిద్యా సదస్సు

మధ్యప్రదేశ్‌లో వింధ్యానగర్‌లోని లోకవిద్యా ఆశ్రమంలో సెప్టెంబర్ 28న అగారియా పంచాయతీ (మహాసభ) జరిగింది. వింధ్యానగర్‌లోని లోకవిద్య ఆశ్రమంలో ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన బలరామ ఆదివాసులు జిల్లా నుండి ముడి ఖనిజం బొగ్గు కలిపి బట్టీ కరిగించి ఇనుమును వేరుచేసే ప్రక్రియను వింధ్యానగర్ ఆశ్రమంలో స్వయంగా బట్టీ నిర్మించి తయారు చేసారు. ఈ మొత్తం ప్రక్రియ ముగ్గురు అగారియాలు (లోహకార్మికులు) 3 గం॥ల పాటు నిర్వహించగా ముడి ఖనిజం నుండి ఇనుమును వేరుచేసే ప్రక్రియను స్థానికంగా చేతివృత్తుల వారు చత్తీస్‌ఘర్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు సింగ్రోలీ ప్రాంత స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ రేణు పాల్గొన్నారు. అగారియా జ్ఞాన పంచాయతీతో ఇనుము కరిగించే సాంకేతిక పరిజ్ఞానం గూర్చి ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఈ ప్రక్రియలో అనేకమంది పనిచేసి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పరికరాలు తయారుచేసే వారిని, ఇప్పుడు కూడా దేశంలో అనేక ప్రాంతంలో అక్కడక్కడ చేస్తున్నారని, ఈ జ్ఞానాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో వుందని తెలియచేసారు.

దేశంలో ప్రస్తుతం వున్న పరిస్థితులలో చేతివృత్తుల వారు తమ జ్ఞానాన్ని పరిరక్షించుకొని గ్రామాలలో స్వయంపోషకంగా తయారు కావల్సిన అవసరం వుందని, అవిధంగా కరిగించిన ఇనుము ద్వారా కొడవళ్ళు, గొడ్డళ్ళు, కత్తులు, వ్యవసాయ పరికరాలు అన్నీ ఉత్పత్తి చేయవచ్చని పెద్దపెద్ద ఉక్కు ఫ్యాక్టరీలలో పనిచేసే నిపుణులైన కార్మికులు 20 వేల రూ॥లు జీతాలు తీసుకుంటున్నారని, లోహకార్మికుల ఆవశ్యకత గ్రామీణ ప్రాంతంలో ఎంతో వుందని, పనికి తగ్గ గుర్తింపు, న్యాయమైన వేతనాలు కొరకు పోరాడాల్సి వుందని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే ఈ కమ్మరి పనిచేసే అగారియాలు కొండరాళ్ళపై హక్కు కోల్పోతున్నారు.

ప్రస్తుతం దేశంలో వున్న చేతి వృత్తుల విధ్వంసం జరుగుతుందని, పాలకులు దీన్ని నిరోదించి చేతివృత్తుల జ్ఞానాన్ని పరిరక్షించి పనికి తగ్గ వేతనం చెల్లించి ఆయా వృత్తుల పరిరక్షణకు పోరాడవల్సి వుందన్నారు.

లోకవిద్య జనాందోళన నుండి సునీల్‌సహస్ర బుద్దే మాట్లాడుతూ డిసెంబరు నెలలో ఇండోర్‌లో మహాపంచాయితీ నిర్వహిస్తున్నామని ఈ పంచాయితీ అన్ని వృత్తులకు చెందిన వారు తమ జ్ఞానాన్ని ప్రదర్శిస్తారని, సమాజంలో మన పనికి తగ్గ విలువను పొందడం కోసం, మన జ్ఞానాన్ని రక్షించుకోవడం కోసం ప్రజల్ని సమీకరించి ప్రతీ గ్రామం స్వయం పోషకంగా తయారు కావల్సి వుందని తెలిపి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం కింద ప్రతీ ఒక్కరిని కూలీలుగా మారుస్తున్నారని, మన జ్ఞానానికి ఇవ్వాల్సిన గుర్తింపు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నిపుణులైన కార్మికులకు వేతనాలు సాధించుకోవల్సి వుందన్నారు.

29వ తేదీన జయంత్ బొగ్గు గని క్వార్టర్స్‌లో కమ్యూనిటీ హాల్‌లో లోకవిద్య జనాందోళన ప్రథమ సదస్సు జరిగింది. స్థానికులే గాకుండా ఇండోర్, సాత్, నాషహడోల్, వారణాసి, దర్బంగా, రాజస్తాన్ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి 100 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. లోకవిద్య దృక్పథం పై చిత్రాసహస్ర బుద్ధే వివరించారు. చర్చల అనంతరం ఈ కింది తీర్మానాలను ఆమోదించింది. గ్రామీణ ప్రాంతాలలో లోకవిద్యా ఆధారంగా ఉపాధికల్పించాలని, వీరి వేతనాలు ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా చెల్లించాలని తీర్మానించారు.

విద్యుత్ పంపిణీలో తీవ్రమైన అసమానతలున్నాయని, పంపిణీ విధానాన్ని గ్రామ, పట్టణ, ప్రాంతాల మధ్య సమంగా పంపిణీ చేయాల్సి వుందనీ, విద్యుత్ ఉత్పాదన విస్తరణ ఎవరికెంత పంపిణీ చేస్తున్నారో తేల్చాలని సమానతా ప్రాతిపదికగా విద్యుత్ పంపిణీ చేయాలని కోరారు.

రోడ్లు, విద్యుత్, తదితర అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో ప్రజలను శరణార్ధులుగా మార్చడం సరికాదని, ప్రాజెక్టు వ్యయంతో సమానంగా శరణార్ధులకు నష్ట పరిహారం చెల్లించాల్సి వుందని తెలిపారు.

30వ తేదీ వింధ్యానగర్‌లోని లోకవిద్య ఆశ్రమంలో ఉదయం 10 గం॥ నుండి 1 గంట వరకు మధ్యప్రదేశ్‌లో లోకవిద్యా జనాందోళన కార్యకలాపాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చించి పైన పేర్కొన్న తీర్మానాలను అమలు చేసేందుకు నిర్ణయించారు.

**- మధ్యప్రదేశ్ ప్రతినిధి**

# "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**చేనేతల 3 రోజుల నిరవధిక దీక్షా (72 గంటలు) కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. తేది 10 నుండి 12 డిసెంబరు 2012, ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద**

భారతదేశంలో వ్యవసాయరంగం తరువాత చేనేత ప్రధానమైన ఉపాధి కల్పనారంగం. చేనేత రంగంపై ఆధారపడి ప్రభుత్వ లెక్కల ప్రకారమే 39 లక్షల మగ్గాలపై షుమారు కోటి మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు. బ్రిటీష్ కాలం నుండి చేనేతరంగం ఎన్నో ఒడిదుడుకులకు గురి అవుతూనే నేటి వరకు చేనేత ఉపాధి కల్పనా రంగంగానే ఉనికిని నిలబెట్టుకుంటూ పెరుగుతున్న ఆధునీకరణ యంత్రాల పోటీ, ఆర్థిక సంస్కరణల ఫలితంగా దేశీయ మార్కెట్లో ఉన్న వస్త్ర రంగంలో ఉన్న పోటీలను తట్టుకొని నిలబడలేక చేనేత కార్మికులు ప్రభుత్వ ఆసరాకు ఎదురు చూస్తున్న విషయం మనందరికి తెలుసు. కాని ప్రభుత్వం పట్ల చేనేతల ఆశలన్నీ ఎండమావులే అయ్యాయి. ఏ రాజకీయ పార్టీ కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో ఉన్నప్పటికి చేనేత కార్మికుల జీవనోపాధి కొరకు విధాన పరంగాను, ఆర్థిక తోడ్పాటు నందించటంలోను సవతి తల్లి ప్రేమనే చూపిస్తున్నాయి.

జాతీయ జౌళి విధానం అమలులోకి వచ్చినప్పటినుండి విదేశాల నుండి ఆధునిక మరమగ్గాలను (ఆటోలూమ్స్, జెట్‌లూమ్స్) ప్రవేశపెట్టి బడా పారిశ్రామిక వేత్తలకు "సాంకేతిక అభివృద్ధి నిధి" అనే చక్కని పేరుతో 40% వరకు సబ్సిడీ నందిస్తూ, దేశీయ వస్త్ర మార్కెట్లో చేనేతలు తట్టుకోలేని పోటీ నేర్పరచి పులి మేక పోటీలాగా బ్రతికితే బ్రతకండి. చస్తే చావండి అన్నట్లు చేనేతల జీవితాలను పులికి మేకను బలిచ్చినట్లుగా చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. ఈవిధానం భారతదేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రప్రభుత్వం కూడా అనుసరిస్తు జౌళి రంగానికి రూ. 6 వేల కోట్లను బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కేవలం చేనేతకు రూ. 349 కోట్లను మాత్రమే కేటాయించటాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు.

సిల్కు చేనేత కార్మికులకు పట్టు నూలుపై కొన్ని రాష్ట్రాలు సబ్సిడీ ఇస్తున్నప్పటికి చేనేతలందరికి లబ్ది చేకూరటం లేదు. ఇదే పరిస్థితి కాటన్ యార్న్‌తో వస్త్రోత్పత్తి చేసే చేనేతలకు కూడా జరుగుతున్నది. దీనికంతటికి కారణం చేనేతల సంఖ్య, ఉత్పత్తి అవసరాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను కేటాయించాలనే ఉద్దేశ్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడమే కారణం. చేనేతల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాల అమలులో కూడా కార్మికులకు దరిచేరడం లేదు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాల్సిన వాటా ధనానికి తగ్గట్లుగా ఆయా రాష్ట్ర బడ్జెట్‌లు లేకపోవడమే. ఈ విషయాలన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన బడ్జెట్‌లను ప్లానింగ్ కమీషన్‌వారు ఆమోదించు సమయంలో చేనేత రంగం కేటాయింపులు గురించి పట్టించు కోకపోవడమే ప్రధాన కారణం.

చేనేతలకు రాజ్యాంగ పరంగా రక్షణ కలిగి ఉన్న చేనేత ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టం మరియు చిలపల నూలు చట్టం అమలు చేయడంలో ఉన్న లోపాలు, నిర్లక్ష్యం వలనే చేనేత వస్త్రం పేరుతో పవర్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులు మార్కెట్ పోటీనిస్తున్నాయి. చేనేత రంగానికి రక్షణ కవచం లాంటి రిజర్వేషన్ చట్టానికి తూట్లు పొడుస్తూ కార్మికులను దిక్కులేని వారిని చేసి ఆకలి దారిద్ర్యం, నిరాశ నిస్పృహలోను, ఆత్మహత్యలకు బలయ్యేటట్లుగా చేస్తున్న ప్రభుత్వ విధానాలను దేశంలోని చేనేత కార్మికులందరు సంఘటితమయి ప్రశ్నించాల్సి ఉంది. రిజర్వేషన్ చట్టం అమలు చేయకపోతే చేనేత రంగానికి భవిష్యత్తు లేదు. రాజ్యాంగంలో సంక్షేమ రాజ్యంగా చెప్పుకున్న ప్రభుత్వం రాజ్యాంగ పీఠికలోనే ఉన్న చేనేత రిజర్వేషను ఉల్లంఘిస్తున్న పాలకులంతా శిక్షార్హులే. ఈ విషయాలను దేశప్రజల దృష్టికి, భారత పార్లమెంటు దృష్టికి తెచ్చేందుకు చేనేత వృత్తి పరిరక్షణే ధ్యేయంగా ఆంధ్ర, కేరళ, తమిళనాడు, కర్నాటక, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు సంబంధించి 50 మంది చేనేత కార్మికులతో 3 రోజులు (72 గంటల పాటు) దీక్షకు త్యాగాలతో సిద్ధమయ్యారు. చేనేత కార్మికుల అందరి జీవనోపాధి, సంక్షేమం కోసం దీక్షను చేపడుతున్న వారికి మద్దతుగా వివిధ రాష్ట్రాల చేనేత కార్మికులందరు "చలో ఢిల్లీ" కార్యక్రమం ద్వారా వేలాదిగా కదిలి ప్రాంతం, భాష, కుల, మత భేదాలు లేకుండా చేనేతలందరు ఒకే జాతిగా వెలుగెత్తి చాటి మనల్ని మనం రక్షించుకుందాం.

**- రాష్ట్ర చేనేత జన సమాఖ్య మరియు జాతీయ చేనేత కార్మిక సమాఖ్య**

# ہندوستان کی عوام اور اسکی گربت ـــ حصہ ٦

وزیر-ا-ازم منموہن سنگھ نےاپنے ایک بیان میں ہندوستان کی عوام سے کہا کہ پیسے پڑوں پے نہیں اگتے؛ ایسا انہونے فٹکر وبیار میں ویدیشی مدرا لگانے کے مسلے پے کہا. کوئی انسے یہ کہے کہ ہندوستانی پیسا تو ویدیشی ملکوں میں اگتا ہے جسکو منموہن سنگھ کی حکومت واپس نہیں لانا چاہتی. اگر یہ پیسا واپس لایا گیا تو ویدیشی مدرا کی ضرورت نہ ہوگی. کیا منموہن سنگھ دیش کی عوام کو بتاینگے کہ ہندوستانی پیسا گیر ملکوں میں کیونکر اگ رہا ہے ؟ بد عنوانی کی اسسے بہتر مثال نہیں ہے.

یو پی اے سرکار کا کہنا ہے کہ فٹکر وبیار کے انکشاف کے لیے سرکاری اجنسیوں کے پاس نہ کوئی تجویز ہے اور نہ پونجی! اسکا صاف صاف مطلب یہ ہوا کہ ہندوستانی کوم پوری ترہ سے ناکبل ہے. کیا ٦٥ سالوں کی آزادی میں ہمنے یہی ناکبلیت حاصل کی ہے؟ اگر ایسا ہے تو فٹکر وبیار میں ویدیشی مدرا اور تجویز کی مانگ فٹکر ویپاریوں کو کرنی تھی، لیکن ایسا نہیں ہوا ہے.

**پھیر کسکی مزبری ہے یہ!**

صاف ظاہر ہے کہ حکمرانوں کی ہے. انکی جماعت میں بڑے بڑے صنعتکار اور پونجیپٹھی شامل ہیں. عام جنتا اور فٹکر ویپاریوں میں اس مدھے کو لیکر پوری بے ترتیبی پیدا ہونی ہے، کیونکیہ سرکار اور مخالفت کی جماعت اس مدھے پر ایک دوسرے سے مخالفت بیان دے رہے ہیں. صداقت کیا ہے اسکا کسی کو اندیشہ نہیں ہے. کسی جماعت نے اقتصادی تحقیقات کے سبوت پر عوام کے سامنے ایسا کوئی دستاویز نہیں رکھا جسسے عوام فایدے اور نکسان کا اندازہ لگا سکے. ظاہر ہے کہ جو کچھ تھوپا جا رہا ہے وہ عوام کی ترکی اور خوشحالی کے لیے نہیں ہے، صرف کچھ انے گنے لوگوں کے لیے ہے جسمے سیاستدان، انکے اپنے اور صنعنکروں اور بڑے بڑے پونجیپتی شامل ہیں. ایک اور لوٹ کی ویوستھا کا آگاز ہو رہا ہے جسمے گریبوں کی گربت اور بدیگی اور فٹکر ویپاری مزدور بن کر رہ جاینگے. یہ سلسلہ اس مزبوری کا ہے جسمے پیسا کمانے کی لالچ کوئی انت نہیں.

**اتنی جلدی بھی کیا تھی ؟**

سالونسال منموہن سنگھ یہ کہتے رہے کہ ایک ملی جلی سرکار ہونے کارن وہ کوئی فیصلہ اپنے من متابیک نہیں کر سکتے، پھیر اس بار کیوں ترنمول کانگریس کی مخالفت کے باوزود سنگھ صاحب نے یہ فیصلہ لیا ؟ کیا سنگھ صاحب کے پاس کوئی جواب ہے؟ بدعنوانیوں میں غوطے کھا رہی سرکار نے اپنا منمانی فیصلہ کیوں لیا؟ مجبوری کیا تھی؟ کویلے کی کانوں کے اوباش سے عوام کا رخ بدلنے کے لیے تو نہیں کیا؟ یہ تو صرف سنگھ صاحب ہی جانتے ہیں. لیکن ایک سوال جو ابر کر آتا ہے وہ ہے کہ انہیں کویلہ منتری کا پڑھ سمبھالنے کی کیا مزبوری تھی؟ کیا سنسد میں یو پی اے کا کوئی صدس اس کابل نہ تھا؟ پر ایسا ماننا تو جیج نہ ہوگا. سیدھی سی بات یہ ہے کی اس کالے سونے کے بٹوارے کی قیادت وہ اپنے پاس رکھنا چاہتے تھے؛ پھیر اس کدرتی وسیلہ کو اپنے من متبیک انے گنے لوگوں میں بانٹ سکیں اور انہونے ویسا ہی کیا. کیگ کی تحقیقات سے جب اسسے جوڈی بدعنوانیا سامنے آیے تو سمستھ کانگریس اور منموہن سنگھ نے کیگ کو کسروار کرار دیتے ہوا کہا کہ کیگ کی رپورٹ ناکبلے گور ہے. یہ تو ایسی بات ہونی کی سکول کے استاد کو سکھانا نہیں آتا! اگر استاد کو سکھانا نہیں آتا تو وہ استاد کیسے بنا؟ اگر کیگ کی رپورٹ نے یو پی اے سرکار کے کویلہ اوباش کو بینکاب نہ کیا ہوتا تو یہی سرکار انکی رپورٹ کا واستا دیتی؛ مطلب یہ کہ بدعنوانیوں کا ساتھ دینے والے سہی اور انکی مخالفت کرنے والے گلت. یہی ہے منموہن سنگھ کی راہنمائی میں یو پی اے کا نظام. اوباش کے یاد اوباش یو پی اے سرکار کی پہچان رہی ہے. ویسے بھی کسی سیاسی دل کو بدعنوانی سے کوئی خاص تکلیف نہیں ہے اور ناہی عوام کی ترکی سے کچھ خاص لگاؤ. ایسی حالت میں یہ یاد رہے کہ کوئی بھی سرکار مرکز میں کیوں نہ آیے عوام کی ترکی اور خوشحالی کسی کی فکر کا موضوع نہیں. اسلیے عوام کو اپنے ترکی کے لیے ان بیمانوں سے کیسے ٹکر لینی ہے اس پر وچار کرنا ہوگا.

మీకు తెలుసా!

భారతదేశంలో సుమారు 50% మంది ఆదాయం రూ. 50/- మాత్రమే అమెరికాలో కూడా తలసరి ఆదాయం 65 డాలర్లు. అమెరికాలో అత్యధిక కరెన్సీ నోట్ విలువ 100 డాలర్లు మాత్రమే మనదేశంలో 90% చెలామణి అయ్యే డబ్బు 500, 1000 రూ॥ల నోట్లలో మత్రమే ఉంది. మనదేశంలో చెలామణి అయ్యే నగదులో పన్ను చెల్లించని నగదు సగంపైనే. అమెరికాలో అది నామమాత్రమే. 500, 1000 రూ॥ల నోట్లు వాడేవారు మనదేశంలో 5% కన్నా తక్కువ వారు కూడా ఎన్నికలప్పుడు, భూమి కొనుగోళ్ళుకు, లంచాలివ్వడానికి, జూదానికి, మద్యానికి, 5 నక్షత్రాల హొటల్‌కు వాడడంతో పాటు సామాన్యుడితో పోటిపడి జీవనానికి ఖర్చుపెడితే సామాన్యుడి గతి ఏమిటి? 50/- రూ॥ల కన్నా పైన ఉన్నా కరెన్సీని రద్దు చేసి అన్నీ లావాదేవీలు బ్యాంకుల ద్వారానే జరిగేదాకా నల్లధనం, లంచగొండితనం, ధరల పెరుగుదల, సామాన్యుడి కష్టాలు తీరవు.

తటవర్తి నారాయణరావు

జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.

జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.

జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఇతరులను దోచుకోవటానికి పనికొచ్చేది జ్ఞానం కాదు.

విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.

వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.

అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే

జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

**"లోకవిద్య ప్రపంచం" చదవండి, చదివించండి, చందాదారులగా చేరండి. సంవత్సర చందా రూ. 50/-**

దీనిలోని వ్యాసాలు యథాతథంగా ఎవరైనా, ఎక్కడైనా ప్రచురించటానికి హక్కులు అందరివి.

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
Loka Vidya Prapancham
D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060. Ph : 040-24152155
e-mail : tnrkoundinyasa@yahoo.com

**BOOK - POST PRINTED MATTER**
**DECEMBER - 2012**

To

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060.**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, Hyderabad-500 060.**